స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్

న్యూఢిల్లీ, నవంబర్ 26: పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు స్పామ్ కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి.

ఇదీ సంగతి..

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పొరబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా?

జియో కస్టమర్లు

- మైజియో యాప్‌కు వెళ్లాలి.
- అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.
- 'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.
- పుల్లి బ్లాక్డ్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.
- అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

వీఐ కస్టమర్లు

- మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫైపై క్లిక్ చేయాలి.
- ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.

ఎయిర్‌టెల్ కస్టమర్లు

- ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.
- అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.
- వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు 'START 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.



భారీగా తగ్గిన బంగారం ధర

2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్ • హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబర్ 26: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం.. గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

శశి రుయా కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 26: బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్థ ఎస్సార్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శశికాంత్ రుయా కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏండ్లు. అనారోగ్య సమస్యలతో సోమవారం అర్ధరాత్రి ముంబైలో మరణించినట్టు రుయా కుటుంబం ఓ ప్రకటనలో మంగళవారం తెలియజేసింది. తన సోదరుడు రవి రుయాతో కలిసి 1969లో ఎస్సార్‌ను శశి రుయా ప్రారంభించారు.

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం గిగ్, గిగ్‌ప్లస్ పేరిట కమ్యుటియల్ స్కూటర్లను తెచ్చింది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.39,999-49,999. సింగిల్ చార్జింగ్‌పై 112 కిమీ దాకా వెళ్లగలవు. ఎస్1 జెడ్, జెడ్‌ప్లస్ మోడళ్లనూ ఆవిష్కరించింది. ధరల శ్రేణి రూ.59,999-64,999.

బయోసిమిలర్స్ ఉత్పత్తిలో
తెలంగాణ భేష్
మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): టీకాలు, జనరిక్ ఔషధాల తోపాటు క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో ప్రపంచ గమ్యస్థానంగా తెలంగాణ వృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఇండో-బెల్జియం లైఫ్ సైన్సెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 33% వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. కొత్త అవకాశాలతో బెల్జియం కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 24-26 మధ్య హైదరాబాద్‌లో జరగనున్న బయో ఏషియా సదస్సులో ఇక్కడికి వచ్చిన ప్రముఖులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హా సెల్ట్, డాక్టర్ రెడ్డీస్ ఎండీ జీ.వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అదానీకి రేటింగ్స్ దెబ్బ

అమెరికా కేసు నేపథ్యంలో ఏడు సంస్థలకు మూడీస్ నెగెటివ్ ఔట్‌లుక్

పలు అదానీ బాండ్లను ప్రతికూలంలో పెట్టిన ఫిచ్

న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికా లంచం కేసులో గౌతమ్ అదానీ ఇరుక్కోవడం.. అదానీ గ్రూప్‌నకు రకరకాల సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీల షేర్ల విలువ దేశీయ స్టాక్ మార్కెట్‌లో పడిపోతుండగా, విదేశీ మదుపరులు పెట్టుబడులకు దూరం జరుగుతున్నారు. తాజాగా ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలైన మూడీస్, ఫిచ్‌ల సెగ కూడా అదానీకి తగిలింది. అదానీ గ్రూప్‌లోని ఏడు సంస్థల రేటింగ్ ఔట్‌లుక్‌ను 'స్టేబుల్' నుంచి 'నెగెటివ్'లోకి దిగజార్చినట్టు మంగళవారం మూడీస్ ప్రకటించింది. వీటిలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్, రెండు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విభాగాలు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్ వన్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌పోర్టేషన్ రెస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలున్నాయి. మరోవైపు అదానీ ఎనర్జీ, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై బాండ్లను నెగెటివ్ మోడ్‌లో పెట్టినట్టు ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. దీంతో ఆయా సంస్థల్లోకి పెట్టుబడులు, బాండ్ల క్రయవిక్రయాలు రిస్క్‌లో పడ్డట్టైంది.



టోటల్‌ఎనర్జీస్‌పై..

ఫ్రాన్స్‌కు చెందిన ఇంధన దిగ్గజం టోటల్‌ఎనర్జీస్.. అదానీ గ్రూప్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టబోమంటూ చేసిన ప్రకటనపై గ్రూప్ సంస్థ స్పందించింది. మా కార్యకలాపాలపై ఈ నిర్ణయం ఏ రకమైన ప్రభావం చూపబోదంటూ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేర్కొన్నది.

నష్టాల్లో స్టాక్స్

మంగళవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ గరిష్ఠంగా 7 శాతానికిపైగా పడిపోయింది. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ 7.05 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4.78 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.50 శాతం, అదానీ పోర్ట్స్ 3.23 శాతం, అదానీ విల్మర్ 2.44 శాతం, అంబుజా సిమెంట్స్ 2.30 శాతం, అదానీ పవర్ 2.04 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ 1.91 శాతం, ఏసీసీ 1.37 శాతం, ఎన్డీటీవీ 0.09 శాతం మేరకు దిగజారాయి. ఇక బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.41 పాయింట్లు కోల్పోయి 24,194.50 వద్ద నిలిచాయి.

నిర్దిష్ట సమయంలోగా..
ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలి

కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఖమ్మం, నవంబర్ 26: వానకాలం ధాన్యం కొనుగోళ్లను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పలువురు మంత్రులతో కలిసి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. సేకరించిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని ధాన్యంలో తాలు, తేమ పేరుతో కోత విధించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖమ్మం నుంచి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులు సన్యాసయ్య, చందన్‌కుమార్, శ్రీలత, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

5న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన

డిసెంబర్ 5న నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.. సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రఘునాథపాలెం వద్ద నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ ప్రదేశాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు రానున్నందున అన్ని ఏర్పాట్లూ పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాజేశ్వరరావు, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ హేమలత తదితరులు పాల్గొన్నారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, తదితరులు

విద్యార్థిని శైలజ మృతి రేవంత్ ప్రభుత్వ హత్యే: తాతా

ఖమ్మం, నవంబర్ 26: రేవంత్‌రెడ్డి పాలనా వైఫల్యం వల్లనే గురుకుల పాఠశాల విద్యార్థిని శైలజ మృతిచెందిందని ఎమ్మెల్సీ తాతా మధు విమర్శించారు. ఆమె మరణం రేవంత్ ప్రభుత్వ హత్యేనని అభివర్ణించారు. ఖమ్మంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం, విద్యార్థిని శైలజకు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్యకు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, బీఆర్ఎస్ నేతలు సండ్ర వెంకటవీరయ్య, లింగాల కమల్‌రాజు, కొండబాల కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

'మమత'లో అరుదైన శస్త్రచికిత్స

ఖమ్మం, నవంబర్ 26: మమత ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్సలతోపాటు తక్కువ ఖర్చుతో అధునిక వైద్యాన్ని అందిస్తున్నట్లు మమత వైద్య విద్యాసంస్థల సెక్రటరీ పువ్వాడ జయశ్రీ తెలిపారు. మమత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జయశ్రీ, న్యూరో సర్జన్ డాక్టర్ జగదీశ్ మాట్లాడారు. న్యూరో విభాగంలో ఓ అరుదైన శస్త్ర చికిత్సను ఇటీవల విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. చింతకాని మండలం ప్రొద్దుటూరుకు చెందిన 80 ఏళ్ల జీ.వెంకయ్య కొన్నేళ్లుగా తలనొప్పి, కళ్లు తిరగగడం, నడుస్తూ తూళి పడడం, ఏ పనీ చేయలేకపోవడం, వాంతులు కావడం, బలహీనంగా ఉండడం, కంటి చూపు తగ్గడం వంటి సమస్యలతో బాధపడుతూ నవంబర్ ఒకటిన మమత ఆసుపత్రికి వచ్చినట్లు చెప్పారు. పరీక్షల అనంతరం అతడి బ్రెయిన్‌లో ట్యూమర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. ఎంతో క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను ఈ నెల 15న విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం రోగి పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని, త్వరలో డిశ్చార్జి చేయనున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ అనురాధ, వైద్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జయశ్రీ, డాక్టర్ జగదీశ్

మాస్టిన్ కుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

నినాదాలు చేస్తున్న మాస్టిన్ కుల సంఘం బాధ్యులు

వైరారూరల్, నవంబర్ 26: మండలంలోని తాటిపూడి గ్రామంలో మంగళవారం మాస్టిన్ సంఘం జాతీయ అధ్యక్షుడు నాగేళ్ల బాబురావు ఆధ్వర్యంలో మాస్టిన్ కుల సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నాగేళ్ల ప్రసాద్ రావు, ఉపాధ్యక్షుడిగా దర్శనం సతీష్, ప్రధాన కార్యదర్శిగా మన్నెం సత్యనందం, సహాయక కార్యదర్శిగా దర్శనం నాగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బద్దుల చిన్న అచ్చయతో పాటు కార్యకర్గ సభ్యులుగా మన్నెం శేఖర్, దర్శనం ప్రభాకర్, నాగేళ్ల రమేష్, దర్శనం కిశోర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో దర్శనం రాములు, నాగేళ్ల ప్రసాద్, నాగేళ్ల రాజు, జోషి, ముత్తయ్య, రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ముదిగొండ, నవంబర్ 26: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ కృష్ణన్ అన్నారు. మంగళవారం మండలంలోని పండ్రేగుపల్లిలో ఈజీఎస్ నిధులతో ఏర్పాటు చేసిన కోళ్లఫారం పనులు, ముదిగొండలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంకుడు గుంతకు శంకుస్థాపన చేసి న్యూ లక్ష్మీపురంలోని నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈజీఎస్‌లో 100 రోజుల పనిదినాలు తప్పనిసరిగా కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంఈవో రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఈజీఎస్ అవార్డు గ్రహీతకు సన్మానం

నాగమణిని సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది

ఖమ్మం రూరల్, నవంబర్ 26: కేంద్రప్రభుత్వం ఆధీనంలో నిర్వహించబడుతున్న ఉపాధి హామీ పథకంలో భాగంగా వంద రోజుల పనిదినాలు పూర్తి చేసుకున్న నాగమణికి సన్మానించారు. మంగళవారం మండలంలోని గుదిమళ్ల గ్రామానికి చెందిన జమ్ముల ముడి నాగమణి ఉత్తమ ఈజీఎస్ అవార్డుకు ఎంపికవడంతో జిల్లా అడిషనల్ డీఆర్‌డీవో, మండల ఏపీవో శ్రీదేవి, గుదిమళ్ల పంచాయతీ కార్యదర్శి మధు, దాస్ మహారాజ్, గ్రామస్తులు నాగమణికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించారు.

'రోల్డ్ గోల్డ్' రుణాలపై బ్యాంకర్ల పోస్టుమార్టం

- తాకట్టు పెట్టిన ఆభరణాల పునఃపరిశీలన
- స్పెషల్ ఆఫీసర్ల నియామకాలు పూర్తి
- నకిలీ బంగారు రుణాల నిర్ధారణపై తర్జనభర్జన

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 26:రోల్డ్ గోల్డ్‌కు రుణాలు మంజూరు చేసిన అంశంపై బ్యాంకర్లు పోస్టుమార్టం ప్రారంభించారు. రుణగ్రహీతలు తాకట్టు పెట్టిన ఆభరణాలను మరోసారి పరిశీలిస్తున్నారు. ఈ అంశంపై విచారణ కోసం స్పెషల్ ఆఫీసర్ల నియామకాలు కూడా ఇప్పటికే పూర్తి చేశారు. కేటుగాళ్లు నకిలీ బంగారం తాకట్టు పెట్టిన వివిధ కొందరు బ్యాంకుల నుంచి పెద్దమొత్తంలో గోల్డ్ లోన్లు పొందారంటూ నాలుగు రోజులుగా ఖమ్మం నగరంలో ప్రచారం జరుగుతున్న విషయం విదితమే. అయితే ఈ విషయం బయటకు తెలిస్తే ఒక సమస్య, తెలియకపోతే మరో సమస్య ఉన్నట్లుగా బ్యాంకర్ల పరిస్థితి ఉంది. సాధ్యమైనంత వరకు రుణాల రికవరిపై అధికారులు దృష్టి సారించారు. ఎట్టి పరిస్థితుల్లో నయానో, భయానో తాము ఇచ్చిన సొమ్మును తిరిగి రాబట్టుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, ఈ అంశంపై బయటకు వచ్చిన కొందరు ఖాతాదారుల విషయంలో నాలుగైదు రోజులు అప్రైజర్లకు సమయమిచ్చి ఆ తరువాత చట్టప్రకారం చర్యలు చేపట్టేందుకు సిద్ధమయినట్లు తెలుస్తోంది. అయితే ఈలోపు ఆయా హెడ్ ఆఫీసుల పరిధిలో బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన ప్రతి ఆభరణాన్నీ మరోమారు క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రధాన బ్యాంకులు నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. మరో నాలుగైదు రోజుల్లో పూర్తిస్థాయిలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల నాణ్యతను, తూకాలను మరోమారు పరిశీలించనున్నట్లు సమాచారం. ఇందుకోసం ఆయా బ్యాంకులు ప్రత్యేకంగా ఏజీఎం, సీనియర్ మేనేజర్లను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించి దిద్దుబాటు చర్యలకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు బ్యాంకర్లలో ప్రధానంగా చర్చ జరిగింది. నాలుగైదు రోజుల తరువాత పూర్తిస్థాయిలో తాకట్టుపెట్టిన ఆభరణాల పునఃపరిశీలన అనంతరం 'ఏయే బ్రాంచీల్లో ఎంతమేరకు నకిలీ బంగారం పెట్టారు? ఇందుకు బాధ్యులు ఎవరు? ఎవరి నుంచి సొమ్ము రికవరీ చేయాలి?' అనే అంశాలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 'నకిలీ బంగారమా? లేక అసలు బంగారమా?' అనేది నిర్ధారణ చేయడం ఎలా అనేది అప్రైజర్లకు, బ్యాంకు సిబ్బందికి తలనొప్పిగా మారింది. ఇటీవల ఓ బ్యాంకులో అనుమానం వచ్చిన చేతి కడియం నిర్ధారణకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేశారు. అయితే, ఈ రోల్డ్ గోల్డ్ రుణాల వ్యవహారంపై ఇంత వరకు ఏ బ్యాంకు అధికారి కూడా అధికారంగా స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం.

కళాక్షేత్రంలో 'ప్రజాపాలన' కార్యక్రమాలు

ఖమ్మం, నవంబర్ 26: కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నందున ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల పేరిట స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ నృత్య నాటక అకాడమీ కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది కాలంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అమలుచేసిన పథకాలపై అవగాహన కల్పించామని అన్నారు. తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య పుంజాలా బృంద సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. జిల్లా అధికారులు సోమశేఖరశర్మ, కళావతి బాయి, నర్సింహారావు, రవిబాబు, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

SUPER HIT... నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,6.00
రాజధాని - బిర్‌సుభోనగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణపద్మావతి ఎ/సి - కాచిగూడ 6.15
ఆరాధన - తార్నక 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జేడిమెట్ల 11.00,6.00
మహలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
ప్రసాద్ - ఎస్.టి.ఆర్.గ్యాక్స్ 11.55,5.35,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.15AM,11.05PM
PVR సింధ్రలేమాల్ - పంజాగుట్ట 1.05,11.05PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.40
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,5.05,7.40,11.05
PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 10.55,4.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,4.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00
PVR పెవిలన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,4.45,1.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.05,7.45,11.10
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,8.00,11.10
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,10.50PM
లుబు మాల్ - కూకట్‌పల్లి 10.40,1.55,4.30,11.20
CCPL - మల్కాజ్‌గిరి 10.00,4.40,1.05
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,4.45,11.10PM
మంత్రామాల్ - అత్తాపూర్ 4.40,11.10PM
సుధ ఎ/సి - శాలిబండ 4.00PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.05,7.35 PM
జి.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి 10.05,1.30,7.25,10.50
ఎం.పి.మాల్ - కాచిగూడ 3.00,9.50PM
పల్లవి థియేటర్ మాల్ - కవాడిగూడ 1.00,7.15
జెమిని ఎ/సి - వరంగల్
తిరుమల ఎ/సి - ఖమ్మం
ఏషియన్ ప్యారైడ్స్ - కరీంనగర్
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
వెంకటేశ్వర - దేవరకొండ
పార్థసారథి ఎ/సి - కల్వకుర్తి
లక్ష్మి ఎ/సి - మహబూబాబాద్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వసుంధర ఎ/సి - భువనగిరి
GLOBAL CINEMAS RELEASE

BIGGEST BLOCKBUSTER 4వ వారం



సంధ్య 35 ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
ప్పృథ్వి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
వెంకటరమణ ఎ/సి - అబిడ్స్ 11.00AM
శ్రీరాములు - మూసాపేట్ 2.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 2.30,6.15
పెన్నేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 2.45(ఒక్క ఆట)
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 2.15,9.00
రంగ 70 ఎ/సి - జేడిమెట్ల 2.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
పంపూర్ణ - పంజగుట్ట 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.302.30,6.30,9.30
తాళ్లూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
SVC సంగీత - ఆర్.సి.పురం 11.302.30,6.30,9.30
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.15
ప్రసాద్ - ఎస్.టి.ఆర్.గ్యాక్స్ 11.25,5.00,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.00,4.45,7.25
PVR సింధ్రలేమాల్ - పంజాగుట్ట 1.35,10.50 PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.05,4.05,11.00
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 1.10,7.40,11.10 PM
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,7.30,10.55
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.40,1.00,4.35PM
PVR పివిఆర్ - మూసారంబాగ్